APTEL /26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్, సంపుటి: 1 సంచిక: 180 సంపాదకులు: గోంగూర శ్రీనివాసరావు పేజీలు: 8 గురువారం 20 ఆగస్టు 2026 వెల: 05/-



2లో

# సముద్రంలో గల్లంతైన

## 7 మంది మత్స్యకారులు..

## ముమ్మరంగా గాలింపు

కోనసీమ, ఆగష్టు 19 : సముద్రంలో గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పారాదీప్‌కు సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో 'ముత్యాలమ్మ' పేరుతో ఉన్న పసుపు రంగు బోటును అధికారులు గుర్తించారు. ఈ బోటు గల్లంతైన మత్స్యకారులు వెళ్లిన బోటేనా? అనే విషయాన్ని ప్రత్యేక బృందాలు పరిశీలిస్తున్నాయి. ఆగష్టు 3న కోనసీమ జిల్లా ఓడలరేవు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ నుంచి IND-AP-E8-MO-135 'ముత్యాలమ్మ' బోటులో ఏడుగురు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లారు. అనంతరం వారు గల్లంతయ్యారు. అప్పటి నుంచి వారి ఆచూకీ కోసం అధికారులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు 300 నాటికల్ మైళ్ల పరిధిలో గాలింపు

# ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం నా రాజకీయ జీవితంలో చూడలేదు



- ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే విలువ ఉంటుందన్న చంద్రబాబు
- వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని వ్యాఖ్య
- జగన్ కు రాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందన్న సీఎం

అమరావతి, ఆగష్టు 19 : శాసనసభ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించిన వైసీపీ అధినేత జగన్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతిలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడిన సీఎం... ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం తన సుదీర్ఘ రాజకీయ జీవితంలోనే ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే వాటికి సరైన గుర్తింపు, విలువ ఉంటాయని, సభకు హాజరుకాకుండా

2 లో



## విద్యార్థుల నిరసనలపై విజయ్ సర్కార్

# యూ-టర్న్..

## 24 గంటల్లోనే ఆదేశాలు వెనక్కి

ఆగష్టు 19 : విద్యార్థులు.. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొనకుండా నిషేధిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను విజయ్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. పాఠశాల, కళాశాల విద్యార్థులు నిరసనలు, ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనకుండా అడ్డుకునేందుకు చర్యలు తీసుకోవాలని విజయ్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ, పోలీసు శాఖ, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఆదేశాలు జారీ చేసిన

మిగతా 2లో...

# విశాఖలో డేటా సెంటర్లపై విమర్శలు

## ♦ మంత్రి లోకేశ్ స్ట్రాంగ్ కౌంటర్

అమరావతి, ఆగష్టు 19 : విశాఖపట్నం డేటా సెంటర్లపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జనసేన ఎమ్మెల్యే నాగమాధవి డేటా సెంటర్లపై అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ అసెంబ్లీలో ఈ మేరకు సమాధానం ఇచ్చారు. డేటా సెంటర్ల నీటి వినియోగంపై దుష్ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. ఏఐ ఆధారిత డిజిటల్ ఎకానమీకి డేటా సెంటర్లు అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. గూగుల్ పెట్టుబడితో విశాఖపై ఇతర ఐటీ కంపెనీలకు ఆసక్తి పెరిగిందని వ్యాఖ్యానించారు. డేటా సెంటర్ల ఎకోసిస్టమ్ 6.5 GWకు చేరితే ఏడాదికి సుమారు 3 టీఎంసీల నీరు అవసరమని వెల్లడించారు.

ఆ నీటిని డేటా సెంటర్లకు మళ్లించం..

కొత్త కూలింగ్ టెక్నాలజీలతో డేటా సెంటర్ల నీటి



2 లో



## ప్రత్యక్ష ఎన్నికల్లో మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపికతో అనేక

# ప్రయోజనాలు

అమరావతి, ఆగష్టు 19: ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపికతో అనేక ప్రయోజనాలు ఉంటాయని మున్సిపల్ పరిపాలన శాఖ

మిగతా 2వ పేజీలో..

# ఫొటో జర్నలిస్ట్‌గా మారిన సీఎం చంద్రబాబు





అమరావతి, ఆగష్టు 19 : వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్ట్‌లు అందరిని కలిపి సీఎం గ్రూప్ ఫొటో తీశారు. కెమెరా తీసుకుని తానే ఫొటో తీస్తానని చెప్పారు. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఫొటో జర్నలిస్ట్‌లు ఈరోజు (బుధవారం) కలిశారు. ఈ సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. అనుభవాలను, అద్భుతమైన చిత్రాలుగా ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు చెప్పారు. మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్ల అంకితభావం, కళాత్మకత, నిరంతర కృషి అభినందనీయమని ప్రశంసించారు.

ప్రతి ఫొటో ఓ మధురమైన ఘట్టాన్ని పదిలపరుస్తుంది..

ఎన్నో చెప్పని కథలకు ఫొటోగ్రాఫర్లు తమ చిత్రాల ద్వారా గొంతుకనిస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. ప్రతి ఫొటో భవిష్యత్తు తరాల కోసం కాలంలోని ఓ

2 లో

# కుమార్తె పొలిటికల్ ఎంట్రీ పై

## కీలక ప్రకటన చేసిన బొత్స సత్యనారాయణ

- స్థానిక సంస్థల ఎన్నికల్లో తన కూతురు పోటీ చేస్తుందన్న బొత్స
- జిల్లా పరిషత్ ఎన్నికల్లో బరిలోకి దింపుతామని వెల్లడి
- అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని విమర్శ



2 లో



## రైతుల ఆదాయాన్ని పెంచడమే

# బ్యాంకుల లక్ష్యం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఆగష్టు 19 : స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు కీలక సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని

2 లో

## కుమార్తె పొలిటికల్ ఎంట్రీపై కీలక ప్రకటన చేసిన బొత్స సత్యనారాయణ

ఆగస్టు 19 : తన కుమార్తె అనూష రాజకీయ అరంగేట్రంపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్య నారాయణ కీలక ప్రకటన చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన కుమార్తె పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. జిల్లా పరిషత్ ఎన్నికల్లో అనూషను బరిలోకి దించుతున్నట్లు స్పష్టం చేశారు. మరోవైపు, అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూటమి ప్రభుత్వంపై బొత్స తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శాసనసభలో కూటమి ప్రభు త్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని, బయట మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. డీఎస్సీ అంశంపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ చైర్మన్ ఎన్నిక సమయంలో అధికార పక్షం బయటకు వెళ్లడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని, రాష్ట్ర చరిత్రలోనే ఇదొక కొత్త విపరీత సంప్రదాయమని విమర్శించారు. ఐదు కోట్ల మంది ప్రజలకు బాధ్యత వహించాల్సిన ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో ప్రవర్తిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల నిరసనలపై విజయ్ సర్కార్ యూ-టర్న్.. 24 గంటల్లోనే ఆదేశాలు వెనక్కి

24 గంటల్లోనే వాటిని సవరించి ఉపసంహరించుకుంది. గత వారం ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు చురుకుగా కార్యక్రమాల్లో పాల్గొన్న విషయాన్ని గుర్తుచేశారు. విద్యార్థుల అభిప్రాయాలు తప్పుగా ఉన్నప్పటికీ, తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ నిరసన తెలిపే హక్కు వారికి ఉందని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్ సింథియా సెల్వి పి.. ఆగస్టు 17న శాఖ జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఉత్తర్వులు పంపించారు.

## సముద్రంలో గల్లంతైన 7 మంది మత్స్యకారులు.. ముమ్మరంగా గాలింపు

కొనసాగుతోంది. కోస్ట్‌గార్డ్‌కు చెందిన ఐదు నౌకలు, నేవీకి చెందిన రెండు నౌకలు గాలింపు చర్యల్లో పాల్గొంటున్నాయి. అలాగే నేవీకి చెందిన రెండు అత్యాధునిక విమానాలతోనూ సముద్రంలో గాలిస్తున్నారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు. మత్స్యకారుల ఆచూకీ కోసం ఒడిశా, పశ్చిమ బెంగాల్, అసోం తీర ప్రాంత రక్షణ విభాగాలతో సమన్వయం చేసుకుంటున్నారు. మరోవైపు, గల్లంతైన బోటులో సుమారు 1,000 లీటర్ల డీజిల్, 20 రోజులకు సరిపడా ఆహార నిల్వలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సముద్ర వాతావరణం అనుకూలంగా ఉండటంతో మత్స్యకారులు క్షేమంగా ఉండే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## విశాఖలో డేటా సెంటర్లపై విమర్శలు..

వినియోగం మరింత తగ్గుతుందని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. డేటా సెంటర్లకు పోలవరం నీటిలో పారిశ్రామిక కేటాయింపుల నుంచే నీరు వస్తోందని వివరించారు. విశాఖ నగర ప్రజల నీటి అవసరాలకు కేటాయించిన నీటిని డేటా సెంటర్లకు మళ్లించమని స్పష్టం చేశారు. పోలవరం నుంచి విశాఖపట్నం నగరానికి గ్రావిటీ ద్వారా నీటి సరఫరాను 18 నెలల్లో అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపడతామని తెలిపారు. డేటా సెంటర్ల కోసం ప్రత్యేక పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తామని వివరించారు. 1 GW థర్మల్ పవర్ ప్లాంట్‌తో పోలిస్తే డేటా సెంటర్‌కు దాదాపు పదో వంతు నీరే అవసరమని వెల్లడించారు. థర్మల్ పవర్ ప్లాంట్ల నీటి వినియోగంపై కాకుండా డేటా సెంటర్లపైనే ఎందుకు నిరసనలు? చేస్తున్నారని మంత్రి లోకేశ్ ప్రశ్నించారు. డేటా సెంటర్ కేటాయింపులకు 6.5 GW పరిమితి విధించినట్లు సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. 6.5 GW డేటా సెంటర్ కేటాయింపుల లక్ష్యం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చే కంపెనీలకే తమ ప్రభుత్వం ప్రయారిటీ ఇస్తుందని స్పష్టం చేశారు. విశాఖపట్నం ప్రజల నీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా డేటా సెంటర్ల అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ఫొటో జర్నలిస్ట్‌గా మారిన సీఎం చంద్రబాబు

మధురమైన ఘట్టాన్ని పదిలపరుస్తుందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫొటోగ్రాఫర్లకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సమాచారం, స్ఫూర్తి అందించేలా చిరస్థాయిగా నిలిచే క్షణాలను మరింతగా బంధించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు.

## ప్రత్యక్ష ఎన్నికల్లో మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపికతో అనేక ప్రయోజనాలు

మంత్రి నారాయణ తెలిపారు. ఎన్నికల్లో నేరు ఎంపికైన వారికి బలమైన ప్రజామోదం ఉంటుందని అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రభావం మేయర్, మున్సిపల్ చైర్మన్‌పై ఉండదని స్పష్టం చేశారు. వీరిద్దరు వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే సుదీర్ఘ అభివృద్ధి ప్రణాళికలు అమలుపరిచే అవకాశం ఉంటుందని అన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు వేగవంతం చేయవచ్చునని చెప్పారు. పెట్టుబడిదారులు, పరిశ్రమలు, పర్యాటక రంగాన్ని మేయర్, చైర్మన్ యాక్టివ్‌గా ప్రమోట్ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాదు.. వీరిద్దరిపై రాజకీయ ప్రభావం తగ్గుతుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకూ అవసరమైన పనులు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. అంతకుముందు అసెంబ్లీలో పురపాలక శాసనాల 4వ సవరణ బిల్లును మున్సిపల్ పరపాలన శాఖ మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన చట్ట సవరణ చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో ఇకపై మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపిక ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరగనుంది. ఇప్పటి వరకూ వీరిద్దరిని పరోక్ష పద్ధతిలో ఎన్నుకుంటున్న సంగతి తెలిసిందే.

## ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం నా రాజకీయ జీవితంలో చూడలేదు

బయట ఎంత మాట్లాడినా ప్రాధాన్యత ఉండదని తెలిపారు. గతంలో తాను సవాల్ చేసి అసెంబ్లీ నుంచి బయటకు వచ్చినప్పటికీ, తమ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం చివరి వరకు సభలోనే ఉంటూ ప్రజాసమస్యలపై పోరాడారని గుర్తుచేశారు. కానీ వైసీపీ నేతలు మాత్రం సభకు రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని, ప్రజాస్వామ్యాన్ని చులకనచేస్తున్న జగన్‌కు అసలురాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్ అసెంబ్లీ నుంచి తప్పించుకుంటున్నారని, డీఎస్సీ అంశంపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ హయాంలో కోత పెట్టిన బీసీ రిజర్వేషన్లను తమ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించిందని, ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలు స్వాగతిస్తుంటే జగన్ ఇంకా బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

## రైతుల ఆదాయాన్ని పెంచడమే బ్యాంకుల లక్ష్యం

సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి,సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. మీావీజులకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. CGTMSE కింద రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు.

## వర్ల రామయ్యకు ఎమ్మెల్సీ పదవి దక్కడం మాదిగ సమాజానికి గర్వకారణం



గుడివాడ, ఆగస్టు 19: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా నాయకులు దేవరపల్లి విక్టర్ బాబు, రావెళ్ల వరుణ్ కుమార్, తొమ్మండ్రు యువరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జాతి బిడ్డగా తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీ కష్టకాలంలో కొండంత అండగా నిలిచిన వర్ల రామయ్యకు ఎమ్మెల్సీ పదవి దక్కడం విధేయతకు దక్కిన అరుదైన గౌరవమని అన్నారు. ఈ నియామకం సామాజిక న్యాయానికి, మాదిగ సమాజ అభ్యున్నతికి మరింత బలాన్ని చేకూర్చాలని ఆకాంక్షించారు. వర్ల రామయ్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని వారు కోరుకున్నారు. కష్టపడే వారికి, పార్టీని నమ్ముకున్న వారికి సముచిత స్థానం ఉంటుందని మరోసారి నిరూపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, యువ నేత నారా లోకేష్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వర్ల రామయ్య రాజకీయ ప్రస్థానం విజయవంతంగాకొనసాగాలని, సమాజానికి మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షిస్తూ మాదిగ ఉద్యోగుల సమాఖ్య తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీడెల్లి మరియ కుమార్, జుజ్జువరపు అనిల్ కుమార్, రాచపూడి బాలస్వామి, ఉడుముల దుర్గారావు, దొప్పలపూడి ధనరాజు, నడిపింటి వెంకటేశ్వరరావు, మధు, నాగుల మనోహర్, బొకినాల కృష్ణ, కుంపటి రాజేంద్రప్రసాద్, చాట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్‌పై హర్షం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం




పోరంకి, ఆగస్టు 19: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం ప్రకటించిన నేపథ్యంలో బీసీ వర్గాలు, కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెనమలూరు నియోజకవర్గంలోని పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం బీసీల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ నిర్ణయం ద్వారా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం మరింత పెరుగుతుందని, ఇది చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. బీసీలకు సామాజిక, రాజకీయంగా మరింత అవకాశాలు కల్పించే ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, కూటమి నాయకులు అనుమోలు ప్రభాకరరావు, పీత గోపీచంద్, కోయ ఆనంద ప్రసాద్, సంగెపు రంగారావు తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మేరకు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావెళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జర్నలిస్ట్ రమణ కు ఘన సత్కారం

పెడన,ఆగస్టు19: 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో బుధవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(పెన్ యూనియన్)ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెడన పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ , జర్నలిస్ట్ పీవీ రమణ ను సన్మానించారు. యూనియన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు బడే ప్రభాకర్ నేతృత్వంలో నగరంలోని ఒక సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి భారత రైల్వే సంస్థ ఇర్కాన్ (ఢిల్లీ) అదనపు జనరల్ మేనేజర్ మరియు ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఉపాధ్యక్షులు మెండు చక్రపాణి, చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రఫీ రంగంలో సుదీర్ఘ సేవలకు అభినందనలు తెలిపారు. విద్యావేత్త కొండవీటి ఈశ్వరరావు, వైద్యశాఖ ఈఈ మెండు లింగయ్య నాయుడు, సీనియర్ జర్నలిస్ట్ "పెన్ " వర్కింగ్



ప్రెసిడెంట్ సింహాద్రి కృష్ణ ప్రసాద్, ప్రముఖ న్యాయవాదులు,సోడిశెట్టి బాలాజీ రావు,ఎం. దుర్గాప్రసాద్, బడే జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## పూల విత్తన కిట్లతో జీవవైవిధ్యం, ఉద్యాన పంటల దిగుబడుల పెంపు






ఉంగుటూరు, ఆగస్టు 19: ఉద్యాన పంటల్లో అంతర పంటగా పూల మొక్కలను పెంచడం ద్వారా పరాగసంపర్కం మెరుగుపడి జీవవైవిధ్యం పెరగడంతో పాటు పంటల దిగుబడులు, నాణ్యత మెరుగుపడతాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఉంగుటూరు మండలం అత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రాంగణంలో ఈ నెల 18న రైతులు, ఉద్యాన శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. 19న పెనమలూరు, ఉంగుటూరు మండలాల్లో క్షేత్ర సందర్శన చేపట్టారు. కృష్ణా జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో, ప్రకృతి వ్యవసాయ విభాగం సహకారంతో జిల్లా ఉద్యాన అధికారి జె. జ్యోతి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కృష్ణా జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పార్థసారథి సహకరించారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలికి చెందిన పూణే పుష్ప పరిశోధనా సంస్థ కీటక శాస్త్రవేత్త డా. ధ్యానేశ్వర్ మధుకర్ ఫిరాకే, తూర్పుగోదావరి జిల్లా వేమగిరి పూల తోటల పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డా. రాజు పాల్గొని పూల విత్తన కిట్ల ప్రాధాన్యత, ఎంపిక, సాగు, నిర్వహణ, ఉద్యాన పంటలతో సమన్వయం తదితర అంశాలను వివరించారు.పుష్పించే మొక్కలను ఉద్యాన తోటల్లో, పొలాల సరిహద్దుల్లో ఏర్పాటు చేయడంద్వారా తేనెటీగలు, సీతాకోకచిలుకలు, ఈగలు, కందిరీగలు తదితర సహజ పరాగసంపర్క కీటకాలను ఆకర్షించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.దీనివల్ల జీవవైవిధ్యం పెరగడంతో పాటు మిత్ర పురుగుల సంఖ్య పెరిగి, శత్రు పురుగుల నియంత్రణకు దోహదపడుతుందని చెప్పారు. మెరుగైన పరాగసంపర్కంతో పండ్ల ఏర్పాటు, పండ్ల నాణ్యత, మొత్తం దిగుబడిలో 15 నుంచి 20 శాతం వరకు మెరుగుదల సాధ్యమవుతుందని వివరించారు. వివిధ కాలాల్లో పుష్పించే మొక్కలను ఎంపిక చేసుకోవడంద్వారా పరాగసంపర్క కీటకాలకు ఎక్కువ కాలం ఆహారం, ఆశ్రయం అందించవచ్చని సూచించారు. అధిక రసాయనిక పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, సమగ్ర కీటక యాజమాన్య పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. అనంతరం పెనమలూరు, ఉంగుటూరు మండలాల్లోని రైతుల ఉద్యాన తోటలను సందర్శించి పూల విత్తన కిట్ల ఏర్పాటు, పుష్ప జాతుల ఎంపిక, పరాగసంపర్క కీటకాలచలనం, తోటల నిర్వహణపై ప్రత్యక్షంగా సాంకేతిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు, ఉద్యాన శాఖ మరియు ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బందికి పూల విత్తన కిట్ల వినియోగం, పరాగసంపర్కం, జీవవైవిధ్యం, ఉద్యాన పంటల ఉత్పాదకత మధ్య ఉన్న సంబంధంపై అవగాహన కలిగింది. భవిష్యత్తులో మరిన్ని ఉద్యాన తోటల్లో పూల కిట్లను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయం పెంపు, పంట నాణ్యత మెరుగుదల, పర్యావరణహిత వ్యవసాయానికి దోహదపడవచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు అదనపు మేనేజర్ నాగమల్లీశ్వరి, వివిధ ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం సందర్భంగా ఆర్యవైశ్యుల ఇలవేల్పు

-- ధాన్యలక్ష్మిగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి --- భక్తి ప్రపత్తులతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించిన మహిళలు





ఒంగోలు, నేటి శుభోదయ ::: శ్రావణమాసం సందర్భంగా ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ పూజల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లొల్లా సూర్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ శ్రావణమాసం అత్యంత భక్తియుతమైన, ప్రశస్తమైన మాసమని తెలిపారు. ఎన్నో పర్వదినాలు, పండుగలు శ్రావణమాసంలో రావడం ఆలయంలో నాలుగు శుక్రవారాలు, నాలుగు సాయంత్రం 6:30 గంటలకు ఆలయ తదియారాధన సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ సౌభాగ్యం నిలవాలని, సిరిసంపదలు కలగాలని, పిల్లల భవిష్యత్తు అభివృద్ధి చెందాలని శ్రావణమాసంలో లక్ష్మీదేవిని పూజించడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. ఈ ఎనిమిది వారాల్లో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు ప్రతి వారం ఒక్కో అష్టలక్ష్మి దేవతా స్వరూపంలో భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహిస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకోవడంతో పాటు సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు కోరారు. పూజ అనంతరం ఆలయ ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ తదియారాధన సంఘం ప్రతినిధులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై ఏపీఓ, జేఈ సమీక్ష





యాడికి ఆగస్టు 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఏపీఓ కె.సి.హెచ్. మద్దిలేటి, జేఈ ఈశ్వరరెడ్డి అధ్యక్షతన ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రతి గ్రామపంచాయతీలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కూలీల సంఖ్యను పెంచాలని అధికారులు సూచించారు. ఉపాధి కూలీలకు సరాసరి రోజువారీ వేతనం రూ. 312 వచ్చేలా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా భూగర్భ జలమట్టాలను పెంచేందుకు ఖండిత, సమతల కందకాలు, ఫామ్ పాండ్స్, సంకెన్ పిట్స్, మ్యాజిక్ డ్రెయిన్స్, వ్యక్తిగత మరియు ఇంటింటి కంపోస్ట్ గుంతల నిర్మాణం, రూఫ్ టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని స్పష్టం చేశారు. వీటితో పాటు ఉద్యానవన పంటల సాగు రామ్‌జీ పనుల క్షేత్రస్థాయి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సాంకేతిక సహాయకులు (టీఏలు), క్షేత్ర సహాయకులు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# తెలుగు సినిమా పరిశ్రమభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

--రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష --విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో వైభవంగా 'వెండితెర - ఓటీటీ అవార్డ్స్ 2025-26'.. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ, ఆగస్టు 19 నేటి శుభోదయ : రాష్ట్రంలో కళలను, కళాకారులను ప్రోత్సహించడంతో పాటు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో 'విబి ఎంటర్‌టైన్‌మెంట్స్' ఆధ్వర్యంలో 'సేవ్ ఆర్టిస్ట్ -- సేవ్ టాలెంట్' పేరుతో నిర్వహించిన "వెండితెర మరియు ఓటీటీ అవార్డ్స్ 2025-26" కార్యక్రమానికి సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడూతూ విజయవాడ మొదటి నుంచీ సాంస్కృతిక, సినీ వ్యాపార రంగానికి అనుకూల ప్రాంతమని, ఇక్కడి నుంచి ఎందరో గొప్ప నటులు, సాంకేతిక నిపుణులు చిత్రసీమకు వెళ్లి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్‌లో షూటింగ్‌లు జరుపుకునే చిత్రాలకు ఉచితంగా, సింగిల్ విండో విధానం ద్వారా వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయని, ఇక్కడ డబ్బింగ్ థియేటర్లు, రికార్డింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్ల ఏర్పాటుకు నిర్మాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే టాలీవుడ్ నిర్మాతలను ఈ విషయమై చర్చలు జరిపామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్వయాన కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో సినీ పరిశ్రమను విస్తరింపజేస్తామని చెప్పారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందుకు వచ్చే వారికి భూ కేటాయింపులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్ తరహాలోనే విజయవాడలోనూ తరచూ సినీ ఈవెంట్లు, అవార్డు వేడుకలు నిర్వహించాలని, ప్రతి ఏటా ఈ అవార్డుల కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాలని నిర్వాహకులకు సూచించారు. మంత్రి కందుల దుర్గేష్ పట్టుదల, చొరవ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో చిత్ర పరిశ్రమకు మళ్లీ మంచి రోజులు వచ్చాయని వేడుకకు హాజరైన సినీ ప్రముఖులు ప్రశంసించారు. మన సంస్కృతిని పరిరక్షిస్తూ, యువ కళాకారుల కలలకు ప్రాణం పోయడమే ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశమని విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా రామకృష్ణ నిర్మాతగా, శరత్ దర్శకత్వంలో విక్రమ్, శ్రీ గాయత్రి నటీనటులుగా పల్లెటూరి ప్రేమ కథగా తెరకెక్కిన "ఉత్తరం"సినిమా సాంగ్ ను లాంచ్ చేశారు..మ్యూజిక్ డైరెక్టర్ మహిమదన్ మ్యూజిక్ బాగుందని కొనియాడుతూ సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సభ్యులు కే.ఎస్. రామారావు, ప్రముఖ హీరో వద్దే నవీన్, సంగీత దర్శకులు రఘు కుంచె, సినీ నటులు దివ్య వాణి, అనిత, రాజీవ్ కనకాల, సమీర భరద్వాజ్, ఆట సందీప్, జ్యోతి,బింబిసార మూవీ ఫేమ్ బేబీ శ్రీదేవి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ, కార్యక్రమ నిర్వాహకులు విష్ణు బొప్పన, రవికుమార్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# బీసీలఆపద్బాంధవుడు నారా చంద్రబాబు నాయుడు

-రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్



పెనమలూరు, ఆగష్టు 19 నేటి శుభోదయ : స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై పెనమలూరు నియోజకవర్గం బీసీ నాయకులు కూటమి నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారని రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్ తెలిపారు. బుధవారం పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ కార్యాలయం పోరంకి లో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనేత విద్యాశాఖ మంత్రి వర్యులు భవిష్యత్తు నాయకులు నారా లోకేష్ ల చిత్రపటాలకు నియోజకవర్గ బీసీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి నారా లోకేశ్ కు,మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ రిజర్వేషన్లతో బీసీలకు మరిన్ని పదవులు కలిగే మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బీసీలపై గత ప్రభుత్వం జగన్ రెడ్డి కక్షగట్టి బీసీ రిజర్వేషన్లకు 10 శాతం కోత విధించాడని, జగన్ రెడ్డి నిర్వాకంతో 16,800 పదవులకు బీసీలు దూరమైన విషయం గుర్తు చేశారు. బీసీలకు రాజకీయ గుర్తింపునిచ్చిన పార్టీ టీడీపీ అని,సీఎం చంద్రబాబు రాకతో మరోసారి బీసీలకు మంచిరోజులు వచ్చాయి అన్నారు. చరిత్రలో ఈరోజు బీసీలు మరిచిపోలేని రోజు అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని, గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు కాబోతున్నాయి అని సంతోషం వ్యక్తంచేశారు. బీసీల పక్షపాతి చంద్రబాబు అని మరోసారి రుజువైందన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు మొట్టమొదటిసారిగా 1994లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు.రామకృష్ణుడు,కింజరాపు ఎర్రన్నాయుడు, దేవేందర్ గౌడ్, కేఈ కృష్ణమూర్తి,వంటి ఎందరో బీసీ నేతలు అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు ప్రోత్సహంతో రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ బీసీలకు మేలు చేసేలా పాలన సాగిస్తున్నారని తెలిపారు.బీసీలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని జగన్ రెడ్డి బీసీల పై కక్షగట్టారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లలో కోత పెట్టి 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందన్నారు. రిజర్వేషన్లలో కోత వల్ల 16,800 పదవులకు బీసీలు దూరమయ్యారన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రి నారా లోకేశ్ తన యువ గళం పాదయాత్రలో గుర్తించారన్నారు. అధికారంలోకి రాగానే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీలకు రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ బిల్లును రూపొందించామన్నారు ఇప్పుడు మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పనతో బీసీలకు రాజ్యాధికారంలో అవకాశం కలుగుతుందన్నారు.బీసీలు తమను తాము పాలించుకునే అవకాశం కలుగుతుందని, చరిత్రలో నేడు మరిచిపోలేని రోజు అని ఆనందం వ్యక్తం చేశారు.బీసీలను రాజకీయంగా ప్రోత్సహించిన పార్టీ తెలుగుదేశం పార్టీ యేనని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న కీలకమైన బీసీ నాయకులందరూ టీడీపీ వెన్నుముక అని జగన్ రెడ్డి బీసీల పై కక్షగట్టారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లలో కోత పెట్టి 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందన్నారు. రిజర్వేషన్లలో కోత వల్ల 16,800 పదవులకు బీసీలు దూరమయ్యారన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రి నారా లోకేశ్ తన యువ గళం పాదయాత్రలో గుర్తించారన్నారు. అధికారంలోకి రాగానే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీలకు రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ బిల్లును రూపొందించామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయనున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు రాకతో బీసీలకు మరోసారి మంచిరోజులు వచ్చాయని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, బీసీలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత బీసీలకు మొదటి బడ్జెట్ లో రూ.39 వేల కోట్లు, రెండో బడ్జెట్ లో రూ.47 వేలు కోట్లు, మూడో బడ్జెట్ లో రూ.51 వేల కోట్లు కేటాయించారన్నారు. బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వ తదుపరి చర్యకు పంపించామని గుర్తు చేశారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కూటమి ప్రభుత్వం కల్పించింది. గీత కార్మికులకు మద్యంషాపులు, బార్లు కేటాయింపుల్లోనూ 10 శాతం మేర కేటాయించారు. మద్యం షాపుల లైసెన్స్ లో 50 శాతం రాయితీ ఇచ్చారని. వడ్డెరలకు క్వారీల కేటాయింపుల్లో 33 శాతం మేర రిజర్వేషన్లు, 50 శాతం మేర సినరేజీ మినహాయింపు ఇచ్చారన్నారు. చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచారన్నారు. 62,541 నేతన్నలకు 200లు, 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 85,940 మంది నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నారన్నారు. 71,536 మంది చేనేతలకు నేతన్నల సేవలో పథకం వర్తింప జేశారన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా చేనేతలకు మేలు కలుగజేయాలన్న సంకల్పంతో నేతన్నల సేవలో పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2024-26 మధ్య 15.67 లక్షల బీసీ లబ్ధిదారులకు రూ.15,588.64 కోట్లు చెల్లించారన్నారు. తల్లికి వందనం పథకం కింద రూ.15 వేల చొప్పున 10.46 లక్షల మంది బీసీ విద్యార్థులకు రూ.1,360.61 కోట్లు అందజేశారన్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంలో భాగంగా 40,610 మంది ఆటో డ్రైవర్లకు రూ.60.91 కోట్లు కేటాయించారన్నారు. స్త్రీ శక్తి పథకం వల్ల ఆటో డ్రైవర్లకు నష్టం కలుగకూడదన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు కూటమి ప్రభుత్వం అదనంగా రూ. 20 వేలు రాయితీ అందజేస్తోందన్నారు. తల్లికివందనం, ఫ్రీ బస్, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, ఉచిత ఇసుక, పెన్షన్లు ఇలా ప్రభుత్వ పథకాలన్నింటిలోనూ ఎక్కువగా లబ్ధి పొందేది బీసీలేనని తెలిపారు.రామకృష్ణుడు,కింజరాపు ఎర్రన్నాయుడు, దేవేందర్ గౌడ్, కేఈ కృష్ణమూర్తి,వంటి ఎందరో బీసీ నేతలు అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు ప్రోత్సహంతో రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ బీసీలకు మేలు చేసేలా పాలన సాగిస్తున్నారని తెలిపారు.బీసీలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని జగన్ రెడ్డి బీసీల పై కక్షగట్టారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లలో కోత పెట్టి 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందన్నారు. రిజర్వేషన్లలో కోత వల్ల 16,800 పదవులకు బీసీలు దూరమయ్యారన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రి నారా లోకేశ్ తన యువ గళం పాదయాత్రలో గుర్తించారన్నారు. అధికారంలోకి రాగానే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీలకు రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ బిల్లును రూపొందించామన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అందరూ ఏకతాటిపైకి వచ్చి కూటమి పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి చంద్రబాబు రుణం తీర్చుకోవాలని కోరారు. బిసిలను మోసం చేసిన జగన్ రెడ్డికి బీసీలు ఇచ్చే తీర్పు చెంపపెట్టు లా ఉండాలని, వైసీపీ పార్టీ బీసీల చేతిలో భూస్థాపితం కావాలని రాష్ట్రం లో ఉన్న బీసీ లందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ తెదేపా అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్,రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాలాజీ, బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు, మండల పార్టీ అధ్యక్షుడు కోయా ఆనందప్రసాద్, మున్సిపాలిటీ బీసీ సెల్ అధ్యక్షులు అంగిరేకుల మురళి మేళమర్తి లక్ష్మి, సిరిగిరి మధు, ఆకునూరు సుబ్బారావు, జోజవరపు లింగేశ్వర రావు, వణుకూరు మారుతి,సురేష్ బాబు, గంగాపురం నాగేంద్ర, శొంఠి నాంచారయ్య, శొంఠి రాధాకృష్ణ రంజిత్ కుమార్,ఈడే అంజిబాబు రామకృష్ణ, రమేష్,కోసూరి రమేష్, కూటమి బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం బీసీలకు 34. శాతం రిజర్వేషన్ ఇస్తున్నందుకు బీసీలంత రుణపడి ఉంటాం

**- రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శౌంరి శివరామప్రసాద్ గౌడ్**



పెనమలూరు, ఆగష్టు 19 నేటి శుభోదయ : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీసీ వర్గాలు హర్షాతిరేకాలతో స్వాగతిస్తోందని రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శౌంరి శివరామప్రసాద్ గౌడ్ అన్నారు. పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఇది బీసీ వర్గాల సామాజిక, రాజకీయ సాధికారతకు చారిత్రాత్మకమైన అడుగు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే చిరకాల ఆకాంక్షను ఈ ప్రభుత్వం నెరవేర్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితలకు రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ వర్గాలు తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. బీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. రాష్ట్రంలోని అన్ని బీసీ వర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్థానిక సంస్థల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించాలని పిలుపునిస్తున్నాము. బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి మంచి కార్యక్రమానికి బీసీ వర్గాలు సంపూర్ణ మద్దతు అందిస్తుందని తెలియజేస్తున్నాము. కార్యక్రమంలో కుటమి నాయకులు పాల్గొన్నారు

# రిజర్వేషన్లతో బీసీలకు అందలం

**---రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



అమరావతి, ఆగస్టు19,నేటి శుభోదయ : స్థానిక సంస్థల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నేతృత్వంలో బీసీ నాయకుల సంబరాలు జరుపుకున్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి బీసీ నేతలు హర్షాతిరేకాలు వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. బీసీలకు వెన్నుదన్నుగా అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు నిలిచారన్నారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపు టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే లభించాయన్నారు. తొలుత అన్న ఎన్టీఆర్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారిని రాజ్యాధికారంలో భాగస్వామ్యులు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను అన్నిరంగాల్లో ముందంజలో ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. అన్న ఎన్టీఆర్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 1995లో సీఎం చంద్రబాబునాయుడు ఆ సంఖ్యను 34 శాతానికి పెంచారన్నారు. 2021 వరకూ ఆ రిజర్వేషన్లు కొనసాగుతూ వచ్చాయన్నారు. జగన్ వచ్చిన తరవాత స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లకు కోత విధించి, 24 శాతం అమలు చేశారన్నారు. దీనివల్ల బీసీలు 16,800 పదవులకు దూరమయ్యారన్నారు. పాలనలో బీసీలు తీవ్ర పాలయ్యారన్నారు. ఇదేంటని ప్రశ్నించిన బీసీలను, ఆ సామాజిక వర్గ నేతలను తప్పుడు కేసులతో వేధించారన్నారు. మరోసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, బీసీలకు మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నా విధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతూ సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలు కోల్పోయిన పదవులు మరోసారి లభించనున్నాయన్నారు. నిర్ణయాధికారంతోనే బీసీలకు అందలం దక్కుతుందని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురుమూర్తి, పేరేపి ఈశ్వర్, మల్లెల ఈశ్వర్, అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటి, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు కి ఎమ్మెల్యే దగ్గుపాటి నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కృతజ్ఞతలు

**ముఖ్యమంత్రి చంద్రబాబు ని ప్రత్యేకంగా కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**



అనంత పురం బ్యూరో ఆగస్టు 19 నేటి శుభోదయ ఒక సామాన్య క్లస్టర్ ఇంచార్జ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవిని ఎమ్మెల్సీగా ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రమాదేవి దంపతులు, ముఖ్యమంత్రి చంద్రబాబు ని ప్రత్యేకంగా కలిశారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రమాదేవితో పాటు ఆమె భర్త టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అనంతపురం నియోజకవర్గంలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మహిళకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు... ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు జిల్లాలో ప్రజా ప్రతినిధులు అందరితో కలిసి సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమాదేవికి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయి అని చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. ఒక సామాన్య బీసీ మహిళకు ఎమ్మెల్సీ పదవి రావడం అన్నది చిన్న విషయం కాదని.. తెలుగుదేశం పార్టీతోనే ఇది సాధ్యమని అన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన బీసీ మహిళలకు ఎమ్మెల్సీ అవకాశం అందించడంపై సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు నూతన ఎమ్మెల్సీ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి కచ్చితంగా న్యాయం చేస్తానని ఆమె తెలిపారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ జశ్వంత్ రావ్





అనంత పురం బ్యూరో ఆగస్టు 19 నేటి శుభోదయ అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత రావు రోజువారీ పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా ఈరోజు కొవ్వూరు నగర్‌లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.నగరంలోని పబ్లిక్ హెల్త్ వర్కర్లు అందరూ తప్పనిసరిగా ఆప్రాన్ ధరించి విధులకు హాజరు కావాలని కమిషనర్ ఆదేశించారు. ఆప్రాన్ ధరించడం ద్వారా పబ్లిక్ హెల్త్ వర్కర్లు పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్నారని ప్రజలకు స్పష్టంగా తెలియడమే కాకుండా, విధి నిర్వహణలో వారి భద్రతకు కూడా ఇది ఉపయోగపడుతుందని కమిషనర్ తెలిపారు.పబ్లిక్ హెల్త్ వర్కర్లు తప్పనిసరిగా ఆప్రాన్ ధరించి మాత్రమే విధులకు హాజరయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు మరియు మేస్త్రీలను కమిషనర్ ఆదేశించారు. అనంతరం బళ్లారి రోడ్డులోని అన్నా క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించి, అక్కడ అందిస్తున్న అల్పాహారం నాణ్యత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.

# ఏబీవీపీ మాచర్ల పట్టణ నూతన కార్యవర్గం నియామకం



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 19; నేటి శుభోదయ మాచర్ల: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మాచర్ల పట్టణ నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు విభాగ కన్వీనర్ అజయ్ కుమార్ తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు వారిలో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించేలా నూతన కార్యవర్గం పనిచేయాలని ఆయన సూచించారు. నూతనంగా నియమితులైన నాయకులకు ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు విద్యార్థుల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. మాచర్ల పట్టణంలోని విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఏబీవీపీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. నూతన కార్యవర్గం - నగర కార్యదర్శి: కార్తీక్ - సంయుక్త కార్యదర్శులు: హేమంత్, రాహుల్- నగర ఎస్ఎఫ్‌డీ కన్వీనర్: శంకర్- నగర ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్: గోపి ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ మధుమూర్తి"**




తాడేపల్లిగూడెం, ఆగస్టు 19 (నేటి-శుభోదయ):: విద్యార్థులు తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి సూచించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లో 2026--27 విద్యా సంవత్సరానికి కొత్తగా ప్రవేశాలు పొందిన ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థులకు డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్.జయరామ్ ఆధ్వర్యంలో ప్రాంగణంలోని.రవీంద్ర కళా భారతి ఆడిటోరియంలో బుధవారం ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఐటీ ఆంధ్రప్రదేశ్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలో ప్రవేశాలు పొందడం అంతిమ విజయంగా భావించకూడదని, నేర్చుకోవడం, ఎదగడం, బాధ్యతను స్వీకరించడం, సమాజానికి తోడ్పడడం వంటి అంశాలతో కూడిన ముఖ్యమైన ప్రయాణానికి ఆరంభమని తెలుసుకోవాలన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థి జీవితంలో మొదటి సంవత్సరం ఎంతో కీలకమైనదని చెప్పారు.విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూ తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలన్నారు. పరిశ్రమలు, ఉద్యోగ రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులను ప్రస్తావించిన ఆయన, కొత్త ఉద్యోగాలు ఉద్భవిస్తుండగా ప్రస్తుత ఉద్యోగాల స్వరూపం కూడా మారుతుందన్నారు. విద్యార్థులు జీవితాంతం “నేర్చుకోవడం, నేర్చుకున్నదాన్ని విడిచిపెట్టడం, మళ్లీ కొత్తగా నేర్చుకోవడం'' అనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. విద్యా జ్ఞానం ఒక్కటే విద్యార్థులను సంపూర్ణంగా తీర్చిదిద్దలేదని, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ప్రాయోగిక సామర్థ్యాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, జట్టు భావన, స్థైర్యం, బాధ్యత, సరైన వైఖరి కూడా అంతే ముఖ్యమని తెలిపారు.ఇంజినీరింగ్ అంటే కేవలం పాఠ్యాంశాలను చదవడం, డిగ్రీ పొందడం లేదా ఉద్యోగం సంపాదించడం మాత్రమే కాదని, సమస్యలను అర్థం చేసుకోవడం, జ్ఞానాన్ని అన్వయించడం, ప్రాయోగిక అనుభవాన్ని పొందడం, సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను అభివృద్ధి చేయడమని స్పష్టం చేశారు. విద్యార్థులు “నేను ఇది చదివాను” అనే స్థాయి నుంచి “నేను దీనిని ఉపయోగించగలను”, చివరికి “ఈ జ్ఞానాన్ని ఉపయోగించి నేను ఏదైనా అభివృద్ధి చేయగలను” అనే స్థాయికి ఎదగాలని చెప్పారు. విద్యార్థులు వినయం, క్రమశిక్షణ, పట్టుదల, నైతిక ప్రవర్తన, బాధ్యత వంటి వాటిని కలిగి ఉండాలని సూచించారు. కమ్యూనికేషన్, పరస్పర సంబంధాల ప్రాముఖ్యతన ఆయన ప్రస్తావిస్తూ, విద్యార్థులు అర్థవంతమైన ప్రశ్నలు అడగాలని, సమూహ కార్యక్రమాలు, కలసి చదివే విధానాల్లో పాల్గొనాలని సూచించారు. ఇతరులతో నిరంతరం తమను తాము పోల్చుకోవద్దని, తమ గత పనితీరుతో ప్రస్తుత పనితీరును పోల్చుకుంటూ నిరంతర స్వీయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఆనందం, ఒత్తిడి మధ్య తేడాను వివరిస్తూ, కేవలం బాహ్య ఒత్తిడితో కాకుండా నేర్చుకోవడంపై సహజమైన ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. అదే సమయంలో విద్యార్థి జీవితంలోని కీలక దశలో తాత్కాలిక ఆకర్షణలకు లోనైతే భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించారు. దీర్ఘకాలిక విజయానికి కష్టపడి పనిచేయడం, నిరంతర సాధన, సమయపాలన, పట్టుదల, సమయాన్ని బాధ్యతాయుతంగా వినియోగించడం అవసరమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఎన్ఐటీ ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల నైపుణ్యం, ప్రయోగశాలలు, పరిశోధనా అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రోబోటిక్స్, సెమీకండక్టర్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, వాటిలో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. విద్యార్థులు తమ నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్యా కాలమంతా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు సమర్థులైన, నైతిక విలువలు కలిగిన, బాధ్యతాయుతమైన, సామాజిక చైతన్యం కలిగిన ఇంజినీర్లుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఎన్ఐటీ ఆంధ్రప్రదేశ్‌లోని పరిశోధన, ఆవిష్కరణల సంస్కృతిని సద్వినియోగం చేసుకొని, సంస్థకు, రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకువచ్చే అర్థవంతమైన ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఎన్ఐటీ ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వి. రమణరావు ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ దేశంలో 31వ ఎన్ఐటీగా స్థాపించబడిన ఈ సంస్థ విజయవంతంగా దశాబ్ద కాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుందని తెలిపారు. సంస్థలోని అధ్యాపకుల బలాన్ని ప్రస్తావిస్తూ, వారి జ్ఞానం, అనుభవం, మార్గదర్శకత్వాన్ని విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఆధునిక సాంకేతికతలపై పట్టు సాదించాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొంటూ, అందుబాటులో బాటలు వేసుకోవాలని వివరించారు. వివరించారు. డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సంస్థ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఇండక్షన్ కార్యక్రమం ఈనెల 28 వరకు కొనసాగనంది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, అసోసియేట్ డీన్లు, పలువురు విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# విద్యా పాఠ్యప్రణాళికలలో మానవ విలువలను పెంపొందించే అంశాలను ప్రవేశపెట్టాలి

**--అసిస్టెంట్ ప్రొఫెసర్ బంటుమిల్లి డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి**





విజయవాడ, ఆగస్టు 19 నేటి శుభోదయ : విద్యా పాఠ్యప్రణాళికల లో మానవ విలువలను పెంపొందించే అంశాలను ప్రవేశపెట్టాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ బంటుమిల్లి డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి అన్నారు. బుధవారం స్థానిక శ్రీ దుర్గామల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగంఆధ్వర్యంలో ప్రపంచ మానవతావాద దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక సాధికారత,ఆధునిక సంఘర్షణలు అంశం పై ప్రసంగించారు.పరుగులు పెడుతున్న సాంకేతిక ప్రవాహం నుంచి యువతను మరలించాలంటే వారికీ నైతిక విలువలతో కూడినసమాజం పట్ల అవగాహన కల్పించాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువతకు మాదకద్రవ్యాలు, మానవ అక్రమరవాణా, కలుషిత ఆహారపు అలవాట్లు తప్పుదారి పట్టిస్తున్నాయని అన్నారు. ఇటువంటి దుర్వసనాలను నిర్మూలించే విధంగా సమాజంలో మార్పు రావాలన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం అధికార దాహన్ని విడచి మానవత్వ విలువలను, మానవ సంబంధాలను పెంపొందించే దిశగా సమాజాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. దీనికి ప్రభుత్వం ఒకటే బాధ్యత కాదని, సమాజంలోని ప్రజలందరూ కూడా మమేకమై మనవీయ సంబంధాలను పెంపొందించుకోవాలని సూచించారు. పి. వి. దుర్గావతి మాట్లాడుతూ నీపు మీడియా ప్రభావం వల్ల యువత మానవత్వపు విలువలను మరచి ఇతర వ్యాసనాలకు గురవుతున్నారని అన్నారు. దేశ భవిష్యత్తు యువత భుజస్కందాలపై ఆధారపడింది కాబట్టి వారు బాధ్యతలను విస్మరించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పద్మజ, అధ్యాపకురాలు జె. హన్నా, అధ్యాపకులు,రాజనీతి శాస్త్ర విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్ కుటుంబం



విజయవాడ, ఆగస్టు 19 (నేటి శుభోదయం):- ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని బుధవారం రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వీ.కే. సీనా నాయక్, పాలకమండలి సభ్యులు వారికి స్వాగతం పలికారు. లింగమనేని రమేశ్ కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

# మునగాల - కూనవరం రోడ్డుపై వరి నాట్లు వేసిన వైసీపీ నాయకులు, గ్రామస్తులు..

**- ఏళ్ల తరబడి నిర్మాణం నిలిచి పోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు..!**



కోరుకొండ, ఆగస్టు 19 (నేటి శుభోదయ); తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ నుంచి మునగాల సీతానగరం మండలం కూనవరం - ముగ్గళ్ళ గ్రామాలకు చెందిన ఆర్. అండ్. బి. రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. కోరుకొండ నుంచి మునగాల మీదుగా కూనవరం వెళ్లే రోడ్డు గోతులు, గుంతలతో అస్తవ్యస్తంగా మారడంతో బుధవారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం కార్యదర్శి మండపాక శ్రీను సారధ్యంలో రైతులు, గ్రామస్తులు, వైసిపి నాయకులు రోడ్డుపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బురద మయంగా మారిన మునగాల నడి రోడ్డు పై వరి నాట్లు వేసి కూటమి ప్రభుత్వ తీరును ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు దాటినా ఈ రోడ్డుకు మోక్షం లేదని మండపాక శ్రీను, కూనవరం ఎం.పి.టి.సి. సభ్యులు భాస్కరరావు, నాయకులు కోటేశ్వరరావు, చిన్న బాబు, వెంకన్న తదితరులు ఆరోపించారు. గత రెండు ఏళ్ల నుంచి ప్రయాణికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఈ రోడ్డు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. ప్రస్తుతం ఈ రోడ్డు పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే... కనీసం రాకపోకలు సాగించడానికి కూడా వీల్లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఏదైనా ఎమర్జెన్సీ వస్తే ఊరి నుంచి బయటకు వెళ్లడానికి కూడా రోడ్డు సరిగ్గా లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ ఊరి సమస్యలు ఇంతటితో ఆగలేదని, రోడ్డు పరిస్థితి దృష్ట్యా కోరుకొండ - సీతానగరం సర్వీసు చేసే ఆర్.టి.సి. బస్సు కొన్ని సంవత్సరాలు నిలిచిపోయిందని మహిళలు నుండి సైతం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఈ రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని, సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇంద్రకీలాద్రిపై ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ ప్రత్యేక పూజలు



విజయవాడ, ఆగస్టు 19 (నేటి శుభోదయ):- ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ బుధవారం ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని సందర్శించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన రవిశంకర్ గురూజీ కి దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈఓ వీ.కే. సీనా నాయక్, పాలకమండలి సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గురూజీ శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి వేదాశీర్వచనం పలకగా, చైర్మన్, ఈవో, లు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రం, లడ్డు ప్రసాదాలను గురూజీకి అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# అగ్నిప్రమాద బాధితులకు ఆర్డీటీ ఆసరా: నిత్యావసరాలు, సామగ్రి పంపిణీ





యాడికి ఆగస్టు 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీ లో వినాయకుని గుడి సమీపంలో చోటుచేసుకున్న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన వెంకటేష్ కుటుంబానికి ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఆర్థికంగా, మానవీయంగా అండగా నిలిచింది. మంగళవారం జరిగిన ఈ ప్రమాదంలో వెంకటేష్ నివసిస్తున్న షెడ్డులోని కిరాణా సామగ్రి, తినుబండారాల తయారీ వస్తువులతో పాటు గృహోపకరణాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. వారికి తక్షణ ఉపశమనం కింద నిత్యావసర సరుకులు, ఇతర ముఖ్యమైన వస్తువులను పంపిణఈ ప్రమాదంలో సుమారు రూ. లక్ష మేర ఆస్తి నష్టం వాటిల్లిందని, జీవనాధారం దెబ్బతిని తీవ్ర ఇబ్బందుల్లో పడ్డామని బాధితులు వాపోయారు. సమాచారం అందుకున్న ఆర్డీటీ సంస్థ ప్రతినిధులు బుధవారం వెంటనే స్పందించి విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. బాధితుల పరిస్థితిని పరిశీలించి, వారికి తక్షణ ఉపశమనం కింద నిత్యావసర సరుకులు, ఇతం ు పంపిణీ చేశారు. ఆపద సమయంలో తక్షణమే స్పందించి సహాయం అందించిన ఆర్డీటీ సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయ కార్యక్రమములో ఆర్డీటీ చైర్మన్ హరినారాయణ, రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ, తాడిపత్రి ఏరియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ లలిత, కోఆర్డినేటర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు..

# వర్షపు నీటి నిల్వలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, ఆగస్టు 19 (నేటి శుభోదయ):- వర్షపు నీటి నిల్వలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా విద్యాధరపురం, బైపాస్ రోడ్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్, హెచ్‌బీ కాలనీ, ఊర్మిళా సుబ్బారావు నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడుతున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో బైపాస్ రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం కల్పించే ఉద్దేశంతో రెండు సింగిల్ సెల్ బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. చర్చ్ సెంటర్ వద్ద క్రాంబే రోడ్ నుండి ఊర్మిళా సుబ్బారావు నగర్ రోడ్డుకు బైపాస్ రోడ్డును దాటి 2.0 మీ ఐ 2.0 మీ పరిమాణంలో సింగిల్ సెల్ బాక్స్ కల్వర్టు నిర్మిస్తున్నారని తెలిపారు. అలాగే ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్ నుండి జోజి నగర్ రోడ్డుకు బైపాస్ రోడ్డును దాటి మరో 2.0 మీ ఐ 2.0 మీ సింగిల్ సెల్ బాక్స్ కల్వర్టును నిర్మిస్తున్నట్లు తెలిపారు. చర్చ్ సెంటర్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు 42 మీటర్ల పొడవుతో పాటు 46 మీటర్ల డ్రెయిన్‌ను కలిగి ఉండగా, దీని ద్వారా సుమారు 3,69,854 చదరపు మీటర్లు క్యాచ్‌మెంట్ ప్రాంతంలోని వర్షపు నీరు సులభంగా వెళ్లే అవకాశం ఉంటుంది. హెచ్‌బీ కాలనీ, కుందల బజార్, క్రాంబే రోడ్ ప్రాంతాలకు దీనివల్ల వరద ముప్పు తగ్గనుంది. జోజి నగర్ వద్ద నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు 42 మీటర్ల పొడవుతో పాటు 38.50 మీటర్ల డ్రెయిన్‌ను కలిగి ఉంటుంది. దీని ద్వారా సుమారు 2,21,000 చదరపు మీటర్లు క్యాచ్‌మెంట్ ప్రాంతంలోని వర్షపు నీరు వేగంగా పారుదల అవుతుంది. నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం హెచ్. బి.కాలనీలో గల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో నాగయ్య హోటల్ సెంటర్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్, టెలిఫోన్ కాలనీ, లలితా నగర్ రోడ్, రైతు బజార్ రోడ్ ప్రాంతాల్లో నీటి నిల్వల సమస్యకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం వర్షపు నీరు వేగంగా డ్రెయిన్ల ద్వారా తరలిపోవడంతో రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. అధికారులు పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం హెచ్. బి.కాలనీలో గల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి సమస్యనైనా వెంటనే పరిష్కరించేటట్టుగా అధికారులు చర్యలు తీసుకోవాలని, అది కేవలం ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు పర్యటించి అక్కడున్న సమస్యలను గుర్తించడం వల్లే జరుగుతుందని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ గోపాల్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ‘వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న వడ్డీ”



‘ తాడేపల్లిగూడెం ఆగస్టు 19 (నేటి -శుభోదయ) వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి ప్రాంతీయ కార్యాలయంలో తాడేపల్లిగూడెం వైసిపి కోఆర్డినేటర్ వడ్డీ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తాడేపల్లిగూడెంలో ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్న వడ్డీ రఘురామ నాయుడును వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తాడేపల్లిగూడెంలో వైసీపీ జెండా ఎగరవేయడం ఖాయమని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని ప్రజలను అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారని ఇచ్చిన హామీలను ఏమి అమలు చేయకుండా మోసపూరితంగా కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని జగన్మోహన్ రెడ్డికి భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని ప్రజలను అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారని ఇచ్చిన హామీలను ఏమిఆయన దుయ్యబట్టారు. వైసీపీ పార్టీ చాలా బలంగా ఉందని రానున్న రోజుల్లో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 33% రిజర్వేషన్లు : సీఎం చంద్రబాబుకు టీడీపీ బీసీ సెల్ ధన్యవాదాలు



గుడివాడ, ఆగస్టు 19 నేటి శుభోదయ : 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు నాయుడుకు టీడీపీ బీసీ సెల్ నాయకులు ధన్యవాదాలు నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ సెల్ జిల్లా బీసీ వర్గాలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం నిర్ణయాలు అభినందనీయమన్నారు. అదేవిధంగా బీసీ ఎంపిక చేయడం పట్ల బీసీ సెల్ నాయకులు హర్షం నాయకులు దేవరపల్లి కోటి మాట్లాడుతూ బీసీలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చేపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గుడివాడ టీడీపీ కార్యాలయంలో నాయకుడు దేవరపల్లి కోటి మాట్లాడారు. కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న వర్గానికి చెందిన రమాదేవిని ఎమ్మెల్సీగా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సెల్ రాజకీయ అవకాశాలు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమన్నారు. స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లతో బీసీలకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. బీసీ వర్గాలకు కేవలం హామీలకే పరిమితం కాకుండా ఆచరణలో ి బీసీ సెల్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. .బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి టీడీపీ బీసీ సెల్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని దేవరపల్లి కోటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ నాయకులు గుండి మెడ రాఘువేంద్ర రావు , రెడ్డప్పారావు,వసంతవాడ దుర్గారావు, రామీదేని వేణుబాబు, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, రెడ్డి షణ్ముఖ, యార్లగడ్డ సుధారాణి, కోలుసు సతీష్, సింగవరపు ప్రభాకర్రావు, కుందేటి ప్రసాద్, ద్వారక, ఆరేపల్లి పాండు, మూడేడ్లశ్రీధర్, వంశి, పోలవెన్ను గోపాలకృష్ణ, ఆదినారాయణ, గొరిపత్తి ప్రసాద్, దిమ్మిటి శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను పరిశీలించిన వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, ఆగస్టు 19 (నేటి శుభోదయ):– విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం గుంటూరులోని నాయుడుపేట ప్రాంతంలో ఉన్న జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను ఇంజినీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్లాంట్‌లో వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాలను వేరు చేసే విధానం, సెన్సార్ల సహాయంతో వివిధ రకాల వ్యర్థాలను గుర్తించే సాంకేతికత, ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వ్యర్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్రక్రియను అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. జిందాల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ రామకృష్ణ, తన సిబ్బందితో కలిసి ప్లాంట్‌లో జరుగుతున్న ప్రక్రియలను ముందుగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషనర్‌కు వివరించారు. అనంతరం వ్యర్థాల స్వీకరణ నుంచి వాటి శుద్ధి, వేరు చేయడం, ప్రాసెసింగ్, విద్యుత్ ఉత్పత్తి వరకు ప్రతి దశను క్షేత్రస్థాయిలో స్వయంగా చూపించి వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, విజయవాడ నగరంలో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించుకుని వాటి నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే విధంగా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. విజయవాడలో సేకరించే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు, భవిష్యత్తులో ఆ విద్యుత్‌ను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, ఎస్టేట్ విభాగం తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో వినియోగించుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం విజయవాడ నగరంలోని వ్యర్థాలను గుంటూరులోని ప్లాంట్‌కు తరలిస్తున్న విధంగానే, అవసరమైన సందర్భంలో ఇతర ప్రాంతాల నుంచి వ్యర్థాలను విజయవాడకు తీసుకువచ్చి నగరంలోనే వాటి నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. వ్యర్థాలను సమస్యగా కాకుండా వనరుగా మార్చే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని, విజయవాడను మరింత పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించాలని కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) కే.దుష్యంత్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ గోపాల నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, జిందాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు.సామాజిక న్యాయానికి చారిత్రాత్మక అడుగు

## – ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, ఆగస్టు 19 (నేటి శుభోదయ):– బిఆర్ టిఎస్ రోడ్డు లోని సెంట్రల్ ఎమ్మెల్యేహా కార్యాలయం వద్ద బీసీలకు గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెంట్రల్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఇప్పిలి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయానికి మరో చారిత్రాత్మక అడుగు వేసిందన్నారు, బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవిత కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సింగం వెంకన్న, ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీ గౌసియా, బెజవాడ తిరుపతిరావు, దొడ్ల చిన్నారావు, ఆకుల సూర్య ప్రకాష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 64వ డివిజన్ లో 'ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచార కార్యక్రమం



విజయవాడ, ఆగస్టు 19 (నేటి శుభోదయ):– 64వ డివిజన్ కండ్రిక లో 'ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఇంటింటికి వెళ్లి ప్రజలతో ఆత్మీయంగా మమేకం అయ్యారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్ లో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా 21 డివిజన్లలో మా టీడీపీ నాయకులు, ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకుంటున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలకు దూరంగా కాకుండా ప్రతి ఇంటి గడప తొక్కుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నామని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని ఉమా అన్నారు. చీణూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచామని, వృద్ధులు, వితంతువులు, ఇతర లబ్ధిదారులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, మంచానికే పరిమితమైన వారికి రూ.10,000, తలసేమియా బాధితులకు రూ.15,000 చొప్పున పెన్షన్లు అందిస్తున్నామని, ప్రతి నెలా తెల్లవారుజామునే వృద్ధుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించడం ద్వారా ప్రభుత్వం పేదల పట్ల తన బాధ్యతను చాటుకుంటోందని, మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, "తల్లికి వందనం" పథకాన్ని పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి బిడ్డకు వర్తింపజేస్తున్నామని, అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు తక్కువ ధరకే భోజనం అందిస్తున్నామని తెలిపారు. "అధికారం మాకు అలంకారం కాదు. ప్రజలకు సేవ చేసే బాధ్యత" అనే భావనతో పనిచేస్తున్నామని కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి సహాయనిధి సాయం అందిస్తున్నామని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకుంటున్నారనిఉమా తెలిపారు. ఇంటింటికీ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నామని, రాబోయే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయ బావుటా ఎగురవేయడం ఖాయమని ఎమ్మెల్యే ఉమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో 64 వ డివిజన్ అధ్యక్షులు కాకొల్లు రవి కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్ కె బాబు, బ్యాంక్ చైర్మన్ సాధం శ్రీనాథ్ , బ్యాంకు డైరెక్టర్లు పొన్నం శేషగిరి , శంకర్ రెడ్డి ,యూనిట్ ఇన్చార్జిలు కాకొల్లు వరలక్ష్మి , నాగేశ్వరి ,కోమరి రాజేష్, కే హర్ష సాయి, , బూత్ కన్వీనర్, కంకణాల బాబు, కోరాడ రమణ, కుప్పిలి రమణ,తిరుపతి రావు ,నల్లిపోగు కన్నా, సుందర్ రావు,టిడిపి నాయకులు పొట్నూర్ అప్పలనాయుడు, పొట్నూరి సూర్యనారాయణ,రాజ్ కుమార్, ఎస్ ఖాజా, వంశీ, ఎస్,హుసేన్ రమేష్, పండు, తిరుపతిరావు, మహిళా నాయకులు పుప్పాల భాను, తేజ , జనసేన నాయకులు, బిజెపి నాయకులు, ,పాల్గొన్నారు,

# ప్రజా తీర్పుతోనే పట్టణ పాలన భేష్ ఎమ్మెల్యే బొలిశెట్టి"



తాడేపల్లిగూడెం ఆగస్టు 19 (నేటి శుభోదయ):: మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రత్యక్షంగా నేరుగా మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను ప్రజలే ఎన్నుకునేలా తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు 4వ సవరణ బిల్లుకు నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నానని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శాసనసభలో ప్రత్యుత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన నిర్ణయాధికారులని, స్థానిక సంస్థల నాయకత్వం కూడా ప్రజల ప్రత్యక్ష తీర్పుతోనే ఏర్పడాలని ఆయన అన్నారు. ప్రజల ప్రత్యక్ష ఎన్నికతో జవాబుదారీతనం పెరుగుతుందని, పారదర్శకత బలపడుతుందని, స్థిరమైన పాలనకు మార్గం సుగుమమతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన యూనియన్ నాయకులు

**– మంత్రి తుమ్మల కృషితో తీరనున్న ఖమ్మం నగర పండ్ల వ్యాపారుల కష్టాలు – ఖానాపూరం పండ్ల మార్కెట్ యార్డుకు రూ.17.72 కోట్లు నిధులు – రోడ్లపై పండ్ల విక్రయాలతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారులకు ఊరట – రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పండ్లు మార్కెట్ యూనియన్ నాయకులు –**





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం నడిబొడ్డులోని ఖానాపురం హవేలీ పరిధిలో నిర్మాణంలో ఉన్న పండ్ల మార్కెట యార్డుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. గతంలో దీని నిర్మాణ పనులు సగంలో నిలిచిపోవడంతో పండ్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్లపైనే పండ్లను విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంత్రి తుమ్మల కృషితో ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణం, అభివృద్ధి పనులకు రూ. 17.72 కోట్ల భారీ నిధులు మంజూరయ్యాయి. ఖానాపురంలో పండ్ల వ్యాపారులకు ప్రత్యేకంగా మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గతంలో నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ, పనులు పూర్తికాకపోవడంతో మార్కెట్ యార్డు వినియోగంలోకి రాలేదు. దీంతో పండ్ల వ్యాపారులు రోడ్ల పక్కనే వ్యాపారాలు నిర్వహించాల్సి వస్తోంది. వాహనాల రాకపోకలు, వర్షాలు, ఎండలు, పారిశుద్ధ్య సమస్యలు తదితరకారణాలతో వ్యాపారులు, కొనుగోలు దారులు ఇబ్బందులు పడుతున్నారు. పండ్ల వ్యాపారులకు శాశ్వతంగా, అన్ని మౌలిక వసతులతో కూడిన మార్కెట్ యార్డు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి తుమ్మల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ ఫలితంగా ఖానాపురం ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ యార్డు ఏర్పాటుకు, అభివృద్ధికి 2026–27 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,772 లక్షలు అంటే రూ. 17.72 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. మొత్తం 31 అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. ఈ పండ్ల మార్కెట్ యార్డులో వ్యాపారులు, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచేలా పండ్ల వ్యాపారులకు మెరుగైన వసతులు కల్పించి, వారి వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు. ఖానాపురం పండఅభివృద్ధి పనులను రూపొందించారు. ఇందులో రూ. 1.02 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ బ్లాక్–ఏ, మరో రూ. 1.02 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ బ్లాక్–బి నిర్మించనున్నారు. అదేవిధంగా రూ. 1.53 కోట్ల చొప్పున కమర్షియల్, ట్రేడర్స్ షాపుల బ్లాక్–ఏ, బ్లాక్–బి నిర్మాణానికి నిధులు కేటాయించారు. ప్రస్తుతం ఉన్న చిన్న ఆర్చ్ రూఫ్ షెడ్లను ట్రేడర్స్ షాపులుగా మార్చేందుకు రూ. 99 లక్షలు, కొత్త కవర్ షెడ్ నిర్మాణానికి రూ. 2.22 కోట్లు కేటాయించారు. 60 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎలక్ట్రానిక్ వెయింగ్ బ్రిడ్జి ఏర్పాటు కోసం రూ. 26 లక్షలు, రైతుల విశ్రాంతి భవనం నిర్మాణానికి రూ. 64 లక్షలు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి రూ. 57 లక్షలు, 90 వేల లీటర్ల సామర్థ్యంతో ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ నిర్మాణానికి రూ. 58 లక్షలు మంజూరయ్యాయి. పండ్ల మార్కెట్ యార్డు భద్రత, సౌకర్యాలు పెంచే చర్యల్లో భాగంగా చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 86 లక్షలు కేటాయించారు. యార్డు ప్రాంగణంలో సీసీ ఫ్లోరింగ్, రోడ్ల అభివృద్ధికి రూ. 3.11 కోట్లు కేటాయించడం ద్వారా మార్కెట్‌లో రాకపోకలు, సరుకు తరలింపు మరింత సులభతరం కానుంది. ఇప్పటికే ఉన్న బిగ్ ఆర్చ్ రూఫ్ షెడ్లలో ట్రేడర్ల షాపుల ఏర్పాటుకు రూ. 2.49 కోట్ల నిధులు కేటాయించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో టవర్ లైట్ల ఏర్పాటుకు, యార్డు విద్యుదీకరణకు కూడా నిధులు మంజూరు చేశారు. షాపింగ్ కాంప్లెక్స్‌లు, కమర్షియల్ మరియు ట్రేడింగ్ షాపులు, చిన్న ఆర్చ్ రూఫ్ షెడ్లు, కవర్ షెడ్, బిగ్ ఆర్చ్ రూఫ్ షెడ్లలోని షాపులకు విడివిడిగా విద్యుదీకరణ పనులు చేపట్టనున్నారు. మొత్తం మార్కెట్ యార్డులోని వివిధ బ్లాకులు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు విద్యుత్ సదుపాయం కల్పించడం ద్వారా మార్కెట్ కార్యకలాపాలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. --- పండ్ల వ్యాపారులకు శాశ్వత పరిష్కారం ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు పూర్తయితే ప్రస్తుతం రోడ్లపై పండ్ల విక్రయాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. వ్యాపారులు ఒకే చోట సౌకర్యవంతంగా తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడంతో పాటు, కొనుగోలుదారులకు కూడా మెరుగైన వాతావరణం ఏర్పడుతుంది. మార్కెట్ యార్డులో షాపులు, కవర్ షెడ్లు, సీసీ ఫ్లోరింగ్, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వెయింగ్ బ్రిడ్జి వంటి సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పండ్ల వ్యాపారాలకు మరింత అనుకూల పరిస్థితులు ఏర్పడనున్నాయి. సగంలో నిలిచిపోయిన పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణాన్ని పూర్తి చేసి, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావడానికి మంత్రి తుమ్మల చేసిన ప్రత్యేక కృషికి ఖానాపురం ప్రాంత పండ్ల వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను గుర్తించి ప్రభుత్వం ద్వారా రూ. 17.72 కోట్ల నిధులు మంజూరు చేయించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు పూర్తయితే ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్లపై వ్యాపారాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాపారులు పేర్కొన్నారు. పండ్ల వ్యాపారులకు మెరుగైన వసతులు కల్పించి, వారి వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు. ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరితగతిన వసతులు కల్పించి, వారి వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు. ఖానాపురం పండచర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రూ. 17.72 కోట్ల నిధులు మంజూరు చేయించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు పూర్తయితే ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్లపై వ్యాపారాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాపారులు పేర్కొన్నారు. పండ్ల వ్యాపారులకు మెరుగైన వసతులు కల్పించి, వారి వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు. ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరితగతిన వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో హర్షం వ్యక్తండాక్టర్ తుమ్మల యుగంధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పండ్లు మార్కెట్ నిధులు మంజూరు చేసినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి,సహకరించిన తుమ్మల యుగంధర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, తదితరులు ఉన్నారు.

## సి.యం చంద్రబాబు నాయుడు కు ఆహ్వానపత్రిక ను అందజేసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయ చైర్మన్, ఈఓ లు



విజయవాడ, ఆగస్టు 19 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నూతన అన్న ప్రసాద భవనం నూతన లడ్డు ప్రసాద భవనం ఈనెల 21 న ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం మధ్యాహ్నంరాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్ కలిసి ఆహ్వానపత్రిక ను, అమ్మవారి ప్రసాదాలను, శేష వస్త్రం అందజేశారు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్ కలిసి ఆహ్వానపత్రిక ను, అమ్మవారి ప్రసాదాలను, శేష వస్త్రం అందజేశారు

## స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేషన్ చైర్మన్లు పార్టీ బీసీ నేతలు



విజయవాడ, ఆగస్టు 19 (నేటి శుభోదయ):- గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ లో స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ వేదికగా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం బీసీ నేతలంతా కలిసి నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ చైర్మన్లు పార్టీ బీసీ విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్లు బీసీ నాయకులు మాట్లాడుతూ ముందుగా బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు జీవితాంతం బీసీలంతా రుణపడి ఉంటారని అన్నారు. పార్టీ పెట్టిన నాటి నుండే తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని బీసీలకు అండగా ఉండే పార్టీ అని అన్నారు. బీసీలకు పెద్దపీట వేసింది ఆరోజు పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అయితే ఈరోజు ఆ విధానాలను ముందుకు తీసుకు వెళుతూ బీసీలకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటూ అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబేనని అన్నారు. ఈ నిర్ణయం ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. గత ఐదు సంవత్సరాలు బీసీలను పట్టించుకోకుండా వదిలేసి బీసీలపై దాడులు చేయించిన పార్టీ నేడు బీసీల కోసం ప్రభుత్వం ఏం చేస్తుంది అని అడుగుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని నాయకులు విమర్శించారు పార్టీ ప్రారంభ రోజుల నుంచి బీసీలను పక్కన పెట్టుకొని బీసీలను హక్కున చేర్చుకుని ఉన్నది ఒక తెలుగుదేశం పార్టీ నేనని అందుకే బీసీల మద్దతు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీకే ఉంటుందని బీసీలకు మేలు జరిగేది కేవలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనేనని నాయకులు తెలియజేశారు రేపు రాబోయే రోజుల్లో బీసీలకు మరిన్ని మంచి రోజులు ఉండబోతున్నాయని బీసీలకు ఇన్ని అవకాశాలు కల్పిస్తూ అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశామని నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాగ వంశీ కార్పొరేషన్ చైర్మన్ ఎరబోతు రమణ, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్,బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, పార్టీ సీనియర్ నాయకులు బొప్పన భవ కుమార్,మాజీ కార్పొరేటర్ లు చెన్నుపాటి గాంధీ, జాస్తి సాంబశివరావు, కాకు మల్లికార్జున యాదవ్ లు, భాను సింగ్, చరణ్ సాయి యాదవ్, పాల మాధవ్, నమ్మి భాను ప్రకాష్, కుంచన దుర్గారావు, అడ్లూరి కొండ, పామర్తి కిషోర్ బాబు, మూరబోయిన రాంబాబు, దాడి మురళి ఉమామహేశ్వరరావు, ఈశ్వరరావు, నందే విజయలక్ష్మి, టిఎన్ఎస్ఎఫ్ మోడీ రాజు రాధిక,ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

## మామిడి పరిశ్రమకు భూమి పరిశీలన



పులిచెర్ల, ఆగస్టు 19,(నేటి శుభోదయ) :మండలంలోని రాయవారిపల్లెలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బుధవారం పర్యటించారు. మామిడి పరిశ్రమ ఏర్పాటుకు ఓ వ్యక్తి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవడంతో పరిశ్రమ స్థాపనకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న భూ వివాదానికి సంబంధించిన స్థలాన్ని కూడా పరిశీలించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి నిబంధనల ప్రకారం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జేసీ తెలిపారు.మామిడి పరిశ్రమ ఏర్పాటుకు ఓ వ్యక్తి ప్రభుత్వానికి ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయసింహ, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నెలకొన్న భూ వివాదానికి సంబంధించిన స్థలాన్ని కూడా పరిశీలించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి నిబంధనల ప్రకారం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జేసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయసింహ, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో బీజేపీని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలపాలి..!!

**- బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌తో తెలుగుశక్తి అధినేత బి.వి.రామ్ భేటీ**







విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 19 విశాఖ తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ మంగళవారం సాయంత్రం హోటల్ గ్రాండ్ బే విశాఖపట్నం లో బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో తమ కుటుంబానికి బీజేపీతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తు చేసినట్లు బి.వి.రామ్ తెలిపారు. “1998లో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి దేశ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో, మా పెద్దనాన్న స్వర్గీయ ఎస్‌బీపీబీకే సత్యనారాయణ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా దేశ సేవ చేశారన్నారు. ఆ గొప్ప సంప్రదాయాన్ని, ఆ అనుబంధాన్ని నేటికీ మేము గర్వంగా కొనసాగిస్తున్నామని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై చర్చ.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు బలమైన, స్థిరమైన, అభివృద్ధిని అందించే నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారు. ఆ ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగాలి. భవిష్యత్తులో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించాలని అభిప్రాయపడ్డారు.”గౌరవనీయులైన నితిన్ నబీన్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ మరింత బలోపేతం కావాలి. తెలుగు ప్రజలకు ఒక నూతన నాయకత్వ దిశను చూపాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ ఒక దిక్సూచిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పూర్తి మద్దతు హామీ.. “భవిష్యత్తులో బీజేపీ సొంతంగా పోటీ చేసినా, పార్టీని మరింత శక్తి వంతమైన రాజకీయ శక్తిగా నిలబెట్టేందుకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని” నితిన్ నబీన్ హామీ ఇచ్చినట్లు బి.వి.రామ్ తెలియజేశారు. దీనికి స్పందించిన నితిన్ నబీన్ “ఆంధ్రప్రదేశ్ ప్రగతి కోసం, తెలుగు ప్రజల సంక్షేమం కోసం కలిసి పనిచేద్దాం” అని భరోసా ఇచ్చినట్లు బి.వి.రామ్ పేర్కొన్నారు.అనంతరం సృజనా చౌదరి, ఎన్.ఈశ్వరరావు, ఆర్.కృష్ణయ్య అందర్నీ మర్యాదపూర్వకంగా తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ కలిశారు.ఈ భేటీ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామంగా పరిగణించబడుతోంది

# హిందూజా బొగ్గు లారీలను నిలుపుదల చేయాలి..!!

**- పరవాడ ప్రాంతం ప్రజలను కాలుష్యం నుండి కాపాడాలి - సిఐటియు నాయకులు గని శెట్టి డిమాండ్**




విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 19 పరవాడ. మండల కేంద్రమైన పరవాడలో హిందూజా బొగ్గు లారీలు కాలుష్యంతో ప్రజల అల్లాడి పోతున్నారని వెంటనే బొగ్గు లారీలను ఈ మార్గం నుండి నిలుపుదల చేయాలని సిఐటియు నాయకులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం పరవాడ సినిమా హాల్ జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ హిందూజా యాజమాన్యం బొగ్గు లారీలను అతివేగంగా నడపడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్లు ధ్వంసం అవుతున్నాయని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని దీని వలన ద్విచక్ర వాహనాలు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రోడ్లు మరమ్మతు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎంఆర్ఓ ఆఫీస్ జంక్షన్ నుండి సినిమా హాల్ జంక్షన్ వరకు రోడ్లు పెద్ద పెద్ద గోతులతో నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. బొగ్గు లారీలు నుండి వచ్చే ధూళి రోడ్లపై పడి ద్విచక్ర వాహనదారులు కంట్లో పడడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ మార్గంలో ప్రజలు ప్రయాణించడమే కష్టంగా మారుతుందని అన్నారు. ఇప్పటికైనా హిందూజా యాజమాన్యం బొగ్గు రైలు మార్గం ద్వారా తీసుకోవాలి తప్ప రోడ్డు మార్గం ద్వారా చేయడం వలన ప్రజల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని లంకెలపాలెం బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందని పూర్తిగా హిందూజే యాజమాన్యం చేస్తున్న నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని వెంటనే రోడ్లు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు రోడ్లపై ట్యాంకర్ల ద్వారా నీరు జల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే హిందూజా యాజమాన్యానికి బొగ్గు రైలు మార్గంగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులుపి.గోవిందరాజు, వర్తక సంఘం నాయకులు జి.శ్రీనివాసరావు, గురునారావు,సత్తిబాబు,వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు

# దక్షిణ వైయస్సార్సీపీలో 34వ వార్డు మత్స్యకారులు భారీ చేరికలు..!!

**- చంద్రబాబు మాయాజాలానికి మత్స్యకారులు బలైపోతున్నారు..**

**- భోగాపురం ఎయిర్పోర్ట్ స్థలాలు మా జాలర్లవి.. తరిమేశారు!**

**- ఉద్యోగం లేదు.. గుర్తింపు ఇవ్వలేదు**

**- రూ. 5వేల కోట్లు అదే స్థలంపై బ్యాంకులు అప్పు ఇచ్చారు!**

**- అక్కడే బతికిన మత్స్యకారులకు ఏనాడైనా ఒక్క రూపాయి ఇచ్చారా?**



విశాఖపట్నం నేటి శుభోదయ ఆగస్టు : 19 మత్స్యకారులను తొలి నుండి చిన్న చూపు చూసే చంద్రబాబు ఇప్పటికీ కూటమి ప్రభుత్వంలో అంటరానితనం అరాచకం తప్పడం లేదని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. ఆశీల మెట్ట కార్యాలయంలో బుధవారం 34 వార్డు నుండి భారీగా మత్స్యకారులు వైఎస్ఆర్సిపిలోకి చేరారు. మత్స్యపారుల జిల్లా అధ్యక్షుడు వాసుపల్లి ధనరాజు ఆధ్వర్యంలో చేరిన మత్స్యకారులకు వాసుపల్లి గణేష్ కుమార్ వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ విశాఖ గొంతు నులిమి భోగాపురంకి తరిమేసిన ఎయిర్పోర్ట్ దగ్గర ఉన్న 14 గ్రామాల స్థలాలు మా మత్స్యకారులువేనని అన్నారు. బ్యాంకుల నుండి 5000 కోట్ల రుణాలు తీసుకువచ్చి బడా బాబులకు అప్పచెప్పారని, అదే స్థలంలో జీవించిన మత్స్యకారులకు ఎప్పుడైనా ఒక్క రూపాయి బ్యాంకు రుణాలు ఇప్పించారా అని వాసుపల్లి ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఎస్టీ జాబితాలో చేరుస్తామని మత్స్యకారులకు మభ్యపెట్టి అదే మేనిఫెస్టో ను చిత్తు కాగితంలా చూసే చంద్రబాబు అధికారంలోకి రాగానే అంటరానితనం చూపిస్తాడన్నారు. ఏమి ఆశించకుండా కేవలం సముద్రాన్ని నమ్ముకునే మా మత్స్యకారులకు ఒక్క ఉద్యోగమైన ఇచ్చారా అని ప్రశ్నించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ లో 2వేల ఎకరాల భూమిని ఇస్తే.. ఉద్యోగాలు అడిగితే బాత్రూములు కడిగేవి మాత్రమే ఉన్నాయి అంటూ అవమానించడం దారుణమన్నారు. తమ జాతి అంటే ఇంత హీనమా చంద్రబాబు అంటూ వాసుపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిర్పోర్టు పెట్టక ముందే అయ్యన్నపాత్రుడు రాజబాబు లాంటివారు తమ మత్స్యకారులు నివసించే ప్రాంతాలు చౌక ధరలకు దోచుకున్నారని ఆరోపించారు. భోగాపురం ఎయిర్పోర్ట్ మత్స్యకారుల స్థలాలు కేవలం ఎకరం 5000 కే కొనుగోలు చేసుకున్నారన్నారు. నిరక్షరాస్యత కలిగిన తమ మత్స్యకారులను వాడుకొని వదిలేస్తున్నారని మండిపడ్డారు. మూడు పార్టీలు రాష్ట్ర అభివృద్ధి పేరుతో దోచుకుంటున్నారన్నారు చంద్రబాబు మాయాజాలానికి మత్స్యకారులు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తె వ ం మత్స్యకారులకు అన్యాయం జరిగితే కాళ్లు పట్టుకోవడం కాదు కాలర్ పట్టుకుని కూడా అడుగుతానని వాసుపల్లి గణేష్ కుమార్ హెచ్చరించారు. ప్రతి కార్యకర్త మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వం అండగా ఉంటుందని, ప్రజల సమస్యలపై పోరాడాలని వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్టేట్ జాయింట్ సెక్రటరీ లింగం శ్రీను, స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ,జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్,వార్డ్ ప్రెసిడెంట్ నీలపు సర్వేశ్వరరెడ్డి, గురజరాపు రవి,జిల్లా వాలంటీర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ దూడ అప్పారావు,జిల్లా స్టూడెంట్ విభాగం వైస్ ప్రెసిడెంట్ గరికిన వెంకటేష్,జిల్లా బీసీ సెల్ కమిటీ దూడ తాతారావు, జిల్లా మత్స్యకార నాయకులు దూడ అచ్చుతా,గంటల దేడు, మెరుగు ఎల్లజీ, సుగాలా నూకరాజు రాజు , వాసుపల్లి నరసింహులు,వార్డ్ మత్స్యకార నాయకులు అంబతి అప్పలరాజు , దాసరి నరసింగ్ రావు , దాసరి ఎల్లయ్య , సూరపతి నరసింగరావు , పిల్లి సత్తిబాబు ,చేపల నూకరాజు, చేపల రాజు,తదితరులు పాల్గొన్నారు.






# ఇప్పుడు ఏమైంది?... కార్మికులను గాలికి వదిలేశారు..!!

**- బీసీలు పార్టీ కాదు టిడిపి... కార్పొరేట్ల కోసం పని చేస్తున్న చంద్రబాబు - ఎన్నికల ముందు 'పెద్ద కొడుకుగా ఉంటాను' అని చెప్పారు... - విశాఖ ఎంపీ భరత్ బై బై ఎయిర్‌పోర్ట్ అనడం మోసం - వైజాగ్ ఎయిర్‌పోర్టును మూసే కుట్రను తక్షణం ఆపాలి - కార్మికుల ఉసురు తీస్తే ఊరుకోము - తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ హెచ్చరిక**

విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 19 విశాఖ వైజాగ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేసి, భోగాపురం కార్పొరేట్ విమానాశ్రయానికి తరలించే కుట్రకు వ్యతిరేకంగా తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం ఎయిర్‌పోర్టు సిబ్బంది, కార్మికులు తో భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ "వైజాగ్ ఎయిర్‌పోర్టును మూస్తే కార్మిక కుటుంబాలు రోడ్డున పడయి. దశాబ్దాలుగా ఇక్కడ పని చేస్తున్న సిబ్బందికి ఏమి సమాధానం చెబుతారు? కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చడానికి పేద, మధ్య తరగతి ప్రజల జీవనోపాధిని బలి ఇవ్వడానికి మేము ససేమిరా ఒప్పుకోము" అని తీవ్రంగా హెచ్చరించారు. బీసీలు పార్టీ కాదు టిడిపి... కార్పొరేట్ల కోసం పని చేస్తున్న చంద్రబాబు. ప్రజల సొమ్ముతో కట్టిన ఈ ఎయిర్‌పోర్టును కొందరి స్వార్థం కోసం మూయడానికి ఎవరికి అధికారం ఇచ్చారు?. ఇది విశాఖ ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం. అవసరమైతే రోడ్లపైకి వచ్చి మరింత ఉద్యమిస్తాం" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరసనలో పాల్గొన్న సిబ్బంది అందరూ "వైజాగ్ ఎయిర్‌పోర్టును కాపాడండి", "కార్మికులకు న్యాయం చేయండి" అంటూ నినాదాలు చేశారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్పొరేట్లకు లాభం చేకూర్చడం కోసం చంద్రబాబు పని చేయడం మానుకోవాలి. ప్రజలకు హామీ ఇచ్చి, ఎంపీ భరత్ ఎయిర్‌పోర్టును మూయం అని చెప్పి.. 'బై బై ఎయిర్‌పోర్ట్' అనడం సరికాదు. ఇది ప్రజలను మోసం చేయడమే" అని మండిపడ్డారు.

ప్రధానమంత్రి వచ్చినప్పుడు కార్మికులంతా స్వాగతం పలికారు. కానీ చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ మోసంతో కూడినవే. ఎన్నికల ముందు 'పెద్ద కొడుకుగా ఉంటాను' అని చెప్పారు. ఇప్పుడు ఏమైంది? కార్మికులను గాలికి వదిలేశారు" అని ప్రశ్నించారు. వైఎస్ఆర్సిపి మాజీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ మాట్లాడుతూ వేలాది కార్మిక కుటుంబాల జీవితాలతో ఆడుకోవద్దు. వైజాగ్ ఎయిర్‌పోర్టును యథావిధిగా కొనసాగించాలి. కార్మికులకు ఉద్యోగ భద్రత, న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. రోడ్లపైకి వచ్చి పోరాడతాం" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మా పార్టీ కార్మికులకి పూర్తిగా అండదండగా ఉంటామని కార్మికులందరికీ భరోసా ఇచ్చారు.నిరసనలో పాల్గొన్న కార్మికులంతా "వైజాగ్ ఎయిర్‌పోర్టును కాపాడండి", "చంద్రబాబు హామీ నిలబెట్టుకో " అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు శక్తి నాయకులు, ఎయిర్‌పోర్టు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# "మాకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం"

**- అసెంబ్లీ సాక్షిగా ఏర్పోర్ట్ కార్మికులపై చంద్రబాబు స్పష్టమైన ప్రకటన చేయాలి - ఓటు వేసిన పాపానికి రోడ్డున పడ్డాం... - విశాఖ ఎయిర్‌పోర్టు మహిళ కార్మికుల ఆక్రందన**






విశాఖపట్నంచ నేటి శుభోదయ ఆగస్టు : 19 విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేసి వేలాది కుటుంబాలను అగాధంలోకి నెడుతున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎయిర్‌పోర్టు కార్మికులు బుధవారం ఉదయం తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ ఆధ్వర్యంలో ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్.ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం మహిళా కార్మికులు బి.జ్యోతి, కే.చిన్నారి, పి.రాధ మీడియాతో మాట్లాడుతూ మేము చంద్రబాబుకు ఓటు వేసిన పాపానికి మా బతుకులు రోడ్డున పడ్డాయి. విశాఖకు వచ్చిన నారా లోకేష్ 'తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పాడని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఎంపీ భరత్ మా చేత పొగడ్తలు పొగిడించుకొని, న్యాయం చేస్తానని చెప్పి ఇప్పుడు కనపడకుండా పరారీలో ఉన్నాడు. స్థానిక ఎమ్మెల్యే గణబాబు కనీసం మా గురించి పట్టించుకోవడం లేదు. ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులకు మా మీద కనీస జాలి కూడా లేదని మండిపడ్డారు.

**అరుణ్ ఏవియేషన్ కాంట్రాక్టర్ లావణ్య బెదిరింపులు**

మా కాంట్రాక్టర్ (అరుణ్ ఏవియేషన్) లావణ్య మేడం యూనిఫామ్స్ ఇవ్వమని బెదిరిస్తోంది. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చడం కోసం ప్రభుత్వం పేద కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతోంది. పెద్దవాళ్లకు ఒక న్యాయం, పేదవాళ్లకు ఒక న్యాయమా?" అని ప్రశ్నించారు. ఆకలి కేకలు "నెల జీతానికి బతికే మేము ఇంటి అద్దెకట్టలేకపోతున్నాం. పిల్లల ఫీజులు కట్టలేకపోతున్నాం. మా పిల్లలు రోడ్డున పడతారు. ప్రభుత్వానికి మా కష్టాలు కనిపించడం లేదా?" అని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఒక్కరే మా గొంతు ఈ దుర్భర సమయంలో తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ మాత్రమే మా కోసం పోరాడుతున్నారు. మిగతా వారంతా మౌనంగా ఉన్నారని తెలిపారు. మాకు న్యాయం చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం. ఒక వేళ మేము ఆత్మహత్యలు చేసుకుంటే దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం అని మహిళలు ముక్తకంఠంతో హెచ్చరించారు.

**కార్మికులకి ఏం న్యాయం చేస్తారో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు చెప్పాలి తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ డిమాండ్**

అసెంబ్లీ సాక్షిగా ఏర్పోర్ట్ కార్మికులపై చంద్రబాబు స్పష్టమైన ప్రకటన చేయాలి. అసెంబ్లీలో ప్రజాప్రతినిధులు కార్మికులకు ఏం న్యాయం చేస్తారో చెప్పాలని లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ డిమాండ్ చేశారు. విశాఖపట్నం ఎయిర్‌పోర్టును డొమెస్టిక్‌గా అయినా కొనసాగించాలి. విశాఖ ఎయిర్‌పోర్టును డొమెస్టిక్‌గా వెంటనే పునరుద్ధరించాలి. కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి. కాంట్రాక్టర్ బెదిరింపులపై చర్యలు తీసుకోవాలి. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. భోగాపురంను ఎవరూ వ్యతిరేకించడం లేదు. కానీ విశాఖ ఎయిర్ పోర్టును పూర్తిగా మూయడానికి వీల్లేదు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, బొల్లినేని వెంకటేశ్వరరావు, ఎయిర్పోర్ట్ కార్మికుల భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ సంబరాలు..!!



విశాఖపట్నం నేటి శుభోదయ ఆగస్టు : 19 పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం విద్యా వర ప్రదాయిని, మహిళా సాధికారతకు మారుపేరు అయిన సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ఈనెల 19, 20 మరియు 22వ తేదీలలో స్వర్ణోత్సవ సంబరాలను జరుపుకోనున్నదని సెయింట్ ఆన్స్ స్వర్ణోత్సవ కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. స్థానిక మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో స్వర్ణోత్సవ బ్రోచర్ ను ఆమె ఆవిష్కరిస్తూ- 1976లో కాల్ టెక్స్ ఆయిల్ కంపెనీ ఇచ్చిన భూభాగంలో, 28 మంది విద్యార్థినులు మరియు 9 మంది స్టాఫ్ మెంబర్స్ తో సెయింట్ ఆన్స్ మహిళా జూనియర్ కళాశాల ఏర్పడిందని, ఇది విశాఖ పారిశ్రామిక ప్రాంతం లో మొట్టమొదటి మహిళా కళాశాలని అన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు నెలతో 50 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని, 51 వ, సంవత్సరంలోకి అడుగుపెడుతోందని అన్నారు. ఇది విద్యారంగంలో పురో గామి అని, సేవారంగంలో అగ్రగామని అన్నారు. ఈ కళాశాలలో చదువుకున్న వేలాదిమంది యువతులు దేశ- విదేశాల్లో వివిధ ప్రత్యేక స్థానాల్లో మహిళా సాధికారతను చాటుతున్నారని అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాల డిగ్రీ కళాశాల గా 1991లో అభివృద్ధిని సాధించిందని, ప్రస్తుతం నాక్ "ఏ" గ్రేడ్ సాధించి, స్వయం ప్రతిపత్తి గల కళాశాలగా రూపాంతరం చెందిందని అన్నారు. ఈ స్వర్ణోత్సవ శుభవేళ ఎంసీఏ మరియు ఎంబీఏ కోర్సులను కూడా కళాశాల లో ప్రవేశపెట్టి, పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయికి కళాశాల ఎదిగిందని అన్నారు. ఈనెల 19వ, తేదీ బుధవారం- విశాఖ ఆర్చ్ బిషప్ రెవరెండ్ ఫాదర్ ఉడుముల బాల ముఖ్యఅతిథిగా స్వర్ణోత్సవాలు ప్రత్యేక ప్రార్థనలతో ప్రారంభం కానున్నాయని ఆమె అన్నారు. 20వ, తేదీ పూర్వ విద్యార్థినుల సమ్మేళనం, డిగ్రీ కళాశాల విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రుల సమావేశం ఉంటుందని, ఆ సమావేశానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని అన్నారు. ఇక 22వ, తేదీ శనివారం జూనియర్ కళాశాల విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొంటారని, లోక్ సభ సభ్యులు శ్రీ ఎం. భరత్ ముఖ్య అతిథిగా, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పిజివిఆర్ నాయుడు అతిథిగా పాల్గొంటారని అన్నారు. ప్రతిరోజు సెయింట్ ఆన్స్ సుపీరియర్ సిస్టర్లు, దేశవ్యాప్తంగా ఉన్న యాజమాన్య ప్రతినిధులు, స్థానిక అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొంటారని ఆమె తెలిపారు. మొత్తం కార్యక్రమాలను డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి తో పాటు కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ క్యాస్లిన్ సమన్వయం చేస్తారు. ఈ సందర్భంగా భారీ సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యార్థినులు సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమాలలో సెయింట్ ఆన్స్ సంస్థ సుపీరియర్ జనరల్ సిస్టర్ పౌలిన అగస్టీన్ హాజరవడం ప్రత్యేకతను సంతరించుకున్న విషయం.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు హర్షనీయం



అనంత పురం ఆగస్టు 19 నేటి శుభోదయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం హర్షనీయమని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మానూలు చంద్రమోహన్ అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు, బీసీలకు ప్రాధాన్యత ఇచ్చే విషయములో తెలుగుదేశం పార్టీయే ముందు అని, ఇది బీసీల సామాజిక న్యాయం రాజకీయ సాధికారత దిశగా మరో కీలక అడుగని పేర్కొన్నారు ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు టిడిపి బీసీల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.బీసీల హక్కులను కాపాడటమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని,అన్ని వర్గాలకు రాజ్యాధికారం అందించాలని ఆలోచనతో ముందుకు వచ్చిన తొలి పార్టీగా టిడిపి చరిత్రలో నిలిచిపోతుందని బిసి రిజర్వేషన్లపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అక్టోబర్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించుకోవడం శుభ పరిణామమని బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అంటే బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడం అని స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం అన్నది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని మాసూలు చంద్రమోహన్ అన్నారు,


NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .